Aum Sri Sai Ram

**Sri Sathya Sai Seva Organisations**

ANDHRA PRADESH

Er.S.G.Chalam, B.E
State President

Geetanjali, 50-50-24/C
Balayya Sastry Layout,
Seethammadhara,
Visakhapatnam-530 013

సర్క్యులర్ నెం-32/ఎస్‌పి/ఎపి                                        తేది: 29.04.2021

**కోవిడ్ ప్రత్యేక సేవలు**

సాయి సోదర సోదరీమణులకు సాయిరాం!

కోవిడ్ సెంకెండ్ వేవ్ మన దేశంపై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతున్న విషయం మనందరికీ తెలిసినదే. ఈ సందర్భంగా మన సంస్థ తరపున చేయదగిన కొన్ని సేవా కార్యక్రమములను అఖిల భారత అధ్యక్ష్యులు సర్క్యులర్‌లో ఇచ్చిన సూచనలను ఈ క్రింద తెలియజేస్తున్నాను.

1. **వాక్సినేషన్ అవగాహన సేవ.**

- మనము, మన కుటుంబ సభ్యులు, మన ఇంట్లో పని చేసేవారు, డ్రైవర్, దోబీ మొదలగు అందరికీ వాక్సినేషన్ పై పూర్తి అవగాహన కల్పించి వారి పేర్లు నమోదు చేసి, వారికి 2 రోజులు సెలవు ఇచ్చి అందరూ తప్పక వాక్సినేషన్ చేయించుకునే విధంగా చూచుట.
- రెండవది మనం ప్రతీరోజూ కలిసే స్నేహితులు, సహోద్యోగులు మొదలగు అందరూ వాక్సినేషన్ చేయించుకోనిచో వారందరికీ సామాజిక మాధ్యమం ద్వారా అవగాహన కల్పించుట.
- మన సంస్థలో ఉన్న సభ్యులందరూ వాక్సినేషన్ తప్పనిసరిగా చేయించుకొనుట.

2. **ఆక్సిజన్ అందించే సేవ:** ఈ సమయంలో ఆక్సిజన్ కొరత చాలా ఉన్నందువలన అవకాసం ఉన్నచో ఆక్సిజన్ కాన్సంట్రేటర్ అందించుట. ఇది సుమారుగా యూనిట్ ధర రూ.60,000/- నుండి రూ.90,000/- వరకు ఉన్నది. వీటిని శ్రీ సత్యసాయి సేవాసంస్థలు పెద్ద మొత్తంలో కొనుగోలు చేయుటకు ప్రయత్నిస్తున్నది. దీనికి సంభందించి మరింత వివరములు తెలియ జేయడం జరుగుతుంది.



3. **పారిశ్రామిక ఆక్సిజన్ కాన్సంట్రేటర్**లను 20-40 పడకల ప్రభుత్వ ఆసుపత్రులకు (పి.హెచ్.సి) అందించే సేవ: చాలా ప్రభుత్వ ఆసుపత్రులలో ఆక్సిజన్ కొరత ఎక్కువగా ఉన్న కారణంగా పారిశ్రామిక ఆక్సిజన్ కాన్సంట్రేటర్లను ఆసుపత్రిలో ఏర్పాటు చేయుటకు శ్రీ సత్యసాయి సేవా సంస్థలు సన్నాహాలు చేస్తున్నది. దీనివలన 100 లీటర్ల ఆక్సిజన్ ఉత్పత్తి అవుతుంది. సుమారు 10-12 మంది పేషంట్లకు ఉపయోగపడుతుంది. దీని ధర సుమారుగా 12 లక్షల వరకు ఉంటుంది. దీనిని జాతీయ స్థాయిలో సమాలోచనలు జరుగుచున్నవి. ఈ సమాచారం కూడా మీకు తెలియజేయడం జరుగుతుంది.



(R)0891-2551624, 5538224, (O) 0891-2569592, 2502582,Cell: 98491-22466
e-mail: sgchalam@yahoo.com
Wherever you are, you are mine - Baba

4. **కోవిడ్ మహమ్మారి - సందేహాలు** : చాలా మందికి కోవిడ్ సందర్భంగా చాలా సందేహాలు వస్తున్నవి. వీటినన్నింటిని నివారించుటకు డా.మోహన్ గారి సలహాలతో కూడిన వీడియోను దీనితో జతచేయడమైనది.
Video Link: https://youtu.be/HFVYpR-abBU

5. **శ్రీ సత్యసాయి కోవిడ్ సేవా సపోర్ట్ కిట్**: ఈ క్రింది వాటితో 30 రోజులకు సరిపడే మెడికల్ కిట్ తయారుచేసి స్లమ్ ఏరియాలలో బాధపడుచున్న కోవిడ్ పేషెంట్లకు అవసరమైన వారికి అందించుట.

| SNO | ITEM | COST /UNIT (RS) | NO OF UNITS | TOTAL(RS) |
|---|---|---|---|---|
| 1 | SWAMI PICTURE ( WHY FEAR WHEN I AM HERE( DESIGN WILL BE GIVEN BY AIP OFFICE ) | 6 | 1 | 6 |
| 2 | విబూధి పొట్లం | 5 | 1 | 5 |
| 3 | మాస్కు (ఉతుక్కొనే విధంగా) | 15 | 2 | 30 |
| 4 | ZINCOVIT ( జింకోవిట్) | 100 PER STRIP | 2 STRIPS | 200 |
| 5 | VITC ( విటమిన్-సి) | 20 PER STRIP | 2 STRIPS | 40 |
| 6 | ఆవిరి పట్టే పరికరం | 100 | 1 | 100 |
| 7 | విక్స్ బిల్లలు | 50 | 1 | 50 |
| 8 | విక్స్ ఆవిరి మాత్రలు | 1 50 ML | 1 | 150 |
| 9 | చేయదగినవి, చేయకూడనివి ప్రింట్అవుట్ | 2 | 1 | 2 |
| | | మొత్తం | | **583** |









6. **ప్రాంతీయ టెలీ మెడిసిన్ సెంటర్** : ప్రాంతీయంగా సమితి స్థాయిలో బ్లడ్ డొనేషన్, ప్లాస్మా డొనేషన్, సాయి భక్తులైన డాక్టర్ల సహాయం పొందే వివరములు మొదలగు వాటితో టెలీ మెడిసెన్ సహాయ కేంద్రం ఏర్పాటు చేయుట. ప్రాంతీయంగా అవసరమైన సమాచారాన్ని పౌరులకు అందించే సేవ.

7. **కోవిడ్ వేక్సినేషన్ సెంటర్ సేవ**: మన సంస్థ సెంటర్లు / సెంటర్‌లో కొంత ప్రదేశం లేదా శ్రీ సత్యసాయి పాఠశాలలో కొంత ప్రదేశాన్ని కోవిడ్ వేక్సినేషన్ సెంటర్‌గా ప్రభుత్వం తాత్కాలికంగా ఉపయోగించే విధంగా అనుమతి ఇచ్చి అక్కడ 2 డోస్‌లు వేక్సినేషన్ వేసుకున్న మన సేవాదళ్ స్వామి ఫోటో మరియు విభూది అందించ వచ్చు.

8. **హోర్డింగ్స్ సేవ**: స్వామి బ్లెస్సింగ్స్‌తో కూడిన, కోవిడ్ జాగ్రత్తలు, వాక్సినేషన్ ఆవశ్యకతతో కూడిన పెద్ద ఫ్లెక్సీలను బహిరంగ ప్రదేశాలలో ఏర్పాటుచేయుట.

9. **సామూహిక ఆధ్యాత్మిక ప్రార్ధనలు:** దేశ వ్యాప్తంగా అందరు సాయి భక్తులు రాత్రి 9:00 నుండి 9:15 వరకు తప్పనిసరిగా సామూహికంగా గ్రాయిత్రీ మంత్రజపం చేసి ఆ విభూది ప్రసాదాన్ని కోవిడ్‌తో బాదపడుతున్న వారికి అందజేసే సేవ చేపట్టుట,

10. **కమ్యూనిటీ కిచెన్స్ - అమృతకలశ  సేవ**: మొదటి దశలో కోవిడ్ సందర్భంగా మనం చేపట్టిన కమ్యూనిటీ కిచెన్స్ మరియు అమృతకలశ సేవను మరల ఈ దఫా కూడా చేపట్టుట.

**అఖిల భారత అధ్యక్షు్యలు పైన సూచించిన వివిధ రకములైన సేవలను మన రాష్ట్రంలో చేపట్టుటకు గాను జిల్లా అధ్యక్షు్యలు మరియు సమితి కన్వీనర్లు ఈ క్రింది విధంగా చేపట్టవలసినదిగా కోరుచున్నాను.**

1. వాక్సినేషన్ అవగాహన సేవను యదాతధంగా ఎంపిక చేసిన గ్రామాలు మరియు సమితులలో చేపట్టవచ్చును.

2. ఆక్సిజన్ కాన్సంట్రేషన్ సేవ : ఇది చాల ముఖ్యమైనది ఎందుకంటే దీనిని రీయూజ్ చేయవచ్చును. మన సంస్థ సభ్యులు/భక్తులు కూడా చాలా మంది ఆక్సిజన్ కొరత కారణంగా ఇబ్బందులు పడుతున్నారు. పెద్ద జిల్లాలలో 4 లేదా 5 చిన్న జిల్లాలలో 2 లేదా 3 యంత్రములను కొని అవసరమైన వారికి అందుబాటులో ఉంచే సేవను చేపట్టవచ్చును.

3. పారిశ్రామిక ఆక్సిజన్ తయారీ యంత్రంలు - అఖిల భారత అధ్యక్షు్యల వారి నుండి సమాచారం అందిన వెంటనే దీని గురించి మీకు తెలియజేయడం జరుగును.

4. సందేహముల సేవ : డా.మోహన్ గారు అందించిన కోవిడ్ సమస్యలు సందేహముల వీడియోను సామాజిక మాధ్యమముల ద్వారా అన్ని గ్రూపులలో ప్రతీ ఒక్కరికీ తెలియజేయవలెను.

5. కోవిడ్ సేవా సపోర్ట్ మెడికల్ కిట్ల సేవ : స్వామి మనకు ఇచ్చిన ప్రత్యేకమైన సేవగా తీసుకొని అవకాశాన్ని బట్టి ఎక్కువమందికి ఈ సేవను మనం అందించవచ్చును ఎందుకనగా కోవిడ్ కారణంగా నారాయణ సేవ మరియు మెడికల్ క్యాంపులు మొదలగు సేవలను నిలిపివేసినందున. మెడికల్ కిట్ల సేవకు ప్రాధాన్యత ఇచ్చి చాల మందికి సహాయం అందించవచ్చును.

6. టెలీ మెడిసెన్ - ఈ సేవను కూడా డాక్టర్లతో సమన్వయం చేసుకుంటూ సమాచార సహాయ సేవను నిర్విరామంగా కొనసాగించవచ్చును. ప్లాస్మా సేవను కొనసాగుచున్నది. దీనిని శ్రీ రాంప్రసాద్ సమన్వయం చేయుచున్నారు కావునా ఏదైనా సమాచారం కావలసిన యెడల శ్రీ రాంప్రసాద్‌ను సంప్రదించవచ్చును.

7. వేక్సినేషన్ సెంటర్ సేవ: జిల్లా అధ్యక్షులు, సమితి కన్వీనర్లు ఈ సేవపై అవకాశము ఉన్న ప్రదేశములలో నిర్వహించవచ్చును.

8. హోర్డింగ్స్ సేవ : ప్రతి జిల్లాలో వీలును బట్టి హోర్డింగ్స్ సేవ చేపట్టవచ్చును.

9. సామూహిక ఆధ్యాత్మిక ప్రార్ధన సమాచారాన్ని అన్ని సమితులు/భజనమండలి కన్వీనర్లు భక్తులందరికీ తెలియజేయవలసినదిగా కోరుచున్నాను.

10. కమ్యూనిటీ కిచెన్స్/అమృత కలశాల సేవను అవకాశమును బట్టి యదావిధిగా కొనసాగించవచ్చును.

సదా సాయిసేవలో

(ఎస్.జి.చలం)